క్లుప్తంగా

విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి



కలెక్టర్‌కు మెమొంటో అందిస్తున్న ఎంపీటీసీ బాలాజీ

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దుద్దెడ శివారులో టోల్‌ప్లాజా సమీపంలో తొగుట క్రాస్ రోడ్డు వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని ఎంపీటీసీ గురజాడ బాలాజీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు మెమొంటోను అందజేసి కోరారు. దుద్దెడ గ్రామ పంచాయతీ పరిదిలోని ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు గ్రామ పంచాయతీ నుంచి తీర్మానం చేసిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సానుకూలంగా స్పందించారని బాలాజీ అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు నరహరీ పాల్గొన్నారు.

స్వయంభూ బుగ్గరాజేశ్వరుడి హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

సిద్దిపేటరూరల్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వయంభూ బుగ్గరాజేశ్వర స్వామికి భక్తులు రూ.2లక్షల 78వేల 621లను కానుకలు, నగదు రూపంలో సమర్పించుకున్నారు. గురువారం నారాయణరావుపేట మండల పరిధిలోని స్వయంభూ బుగ్గరాజేశ్వర స్వామి ఆలయ హుండీని ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, పోలీస్‌శాఖ సమక్షంలో లెక్కించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు శివరాజ్, మోహన్‌రెడ్డి, చందు, ఆలయ చైర్మన్ కిషన్, డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, బాలేశ్‌గౌడ్, శ్రీనివాస్, రాజనర్సు, రాణి రఘుపతిరెడ్డి, పూజారి సీతారామశర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యాభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని హెచ్‌ఎం ర్యాకం మల్లేశం కోరారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మన ఊరు–మన బడి' కింద మంజూరైన నిధులతో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులతో పాటు ప్రత్యేక వనరులను సమకూర్చారన్నారు. విద్యార్థులను మరింత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు కృషి చేయాల్సి ఉందన్నారు.

డ్రోన్ స్ప్రేయర్‌తో రైతులకు మేలు

కోహెడరూరల్(హుస్నాబాద్): డ్రోన్ ద్వారా వరి పొలంలో మందులు స్ప్రే చేయడంతో రైతులకు మేలు చేకూరుతుందని కూరెల్ల సర్పంచ్ గాజుల రమేశ్ అన్నారు. సింగరాయ మహిళా సమాఖ్య ద్వారా తీసుకొచ్చిన డ్రోన్‌తో మండలంలోని కూరెల్లకు చెందిన ఆకుల నర్సయ్య వరి పొలంలో మందులు స్ప్రే చేయడాన్ని గురువారం రైతులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ మందులు తక్కువ వ్యయం, తక్కువ నీటితో పొలంలో బాగా పిచికారీ అవుతుందన్నారు. దీంతో దోమలు, కీటకాలు మృతి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు తిరుపతి, నరేశ్, రైతులు ధర్మయ్య, శ్రీనివాస్, శంకరయ్య, కనకయ్య, రాజయ్య, అగ్రికాప్ ట్రైనీ నవీన్, సూర్య, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు'



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, తదితరులు

దుబ్బాకటౌన్: ఎమ్మెల్యే రఘునందన్‌రావును దుబ్బాక ప్రజలు నమ్మే స్థితిలో లేరని.. వచ్చే ఎన్నికల్లో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా భూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాకలో మున్సిపల్ వైస్ చైర్మన్ అధికం సుగుణ బాలకిషన్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రొట్టె రాజమౌళితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఉప ఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలిచిన రఘునందన్‌రావు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిల కృషితో దుబ్బాకలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతుంటే వారిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు లలిత, యాదగిరి, బంగారయ్య, బాలకృష్ణ, స్వామి, నాయకులు తదితరులు ఉన్నారు.

వసతుల నిలయం గురుకులం

- ఇంగ్లిష్ మీడియంలో బోధన
- 5వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- మార్చి 6 వరకు గడువు
- ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష



దౌల్తాబాద్ గురుకుల పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కేజీ టూ పీజీ మిషన్‌లో భాగంగా 2023–24 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఇంగ్లిష్ మీడియంతో విజయవంతంగా నడుస్తున్న గురుకులాల్లో కొన్నేళ్లుగా తీవ్ర పోటీ నెలకొంది. సిద్దిపేట జిల్లాలో హబ్సీపూర్, దౌల్తాబాద్, పొన్నాల, వర్గల్, గొల్లపల్లి, జగదేవ్‌పూర్, నారాయణరావుపేట్, శేరిపల్లి, హుస్నాబాద్, సిద్దిపేటలో గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఈ నెల 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా మార్చి 6 వరకు గడువు ఉంది.

జిల్లాలో 840 సీట్లు

జిల్లాలో 10 గురుకులాల్లో 5వ తరగతిలో 80 చొప్పున సీట్లు ఉన్నాయి. ప్రైవేట్‌కు దీటుగా విద్యా బోధనతో పాటు సకల వసతులు ఉంటాయి. ఒక్కసారి ప్రవేశం పొందితే 10వ తరగతి వరకు ఉచితంగా చదువు, హాస్టల్‌తో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తారు. బట్టలు, పుస్తకాలు, కాస్మొటిక్ చార్జీలు అందిస్తున్నారు.

మార్చి 6 వరకు గడువు

5వ తరగతికి ప్రవేశం పొందే విద్యార్థులు దరఖాస్తులను htt p://t-r-er-ide nt-i-a. cff. gov. i n, htt p://t-fcet.-c-f-f.-g-o-v.i n వెబ్‌సైట్ ద్వారా మార్చి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఒక ఫోన్ నంబర్‌తో ఒక దరఖాస్తు మాత్రమే చేసుకోవచ్చు. వేరే వారి ఫొటోలు పెట్టి దరఖాస్తు చేసే వారిపై సెక్షన్ 416, ఐపీసీ 1,860 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. 2022–23 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అన్ని జిల్లాలో గుర్తించిన కేంద్రాల్లో ఉంటుంది.

విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గురుకుల పాఠశాల పేద విద్యార్థులకు వరం. నాణ్యమైన భోజనం అందించడంతో పాటు ఇంగ్లిష్ మీడియంలో బోధన అందిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. పేద విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– శోభారాణి,
జిల్లా గురుకుల పాఠశాలల కన్వీనర్

సాదాసీదాగా మున్సిపల్ సమావేశం



సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి అధ్యక్షతన గురువారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు పలు అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. ప్రధానంగా ఇంటి పన్నులు తగ్గించే విషయంపై చర్చించిన సభ్యులు 0.25 శాతం నుంచి 0.125 శాతానికి తగ్గించాలని నిర్ణయం చేశారు. అలాగే రాబోవు వేసవి కాలంలో మంచినీటి సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, పట్టణంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, యాట కనకమ్మ, జుబేదా ఖాతూన్, ఉడుముల ఇన్నమ్మ, తుమ్మలపల్లి లీల, ముస్త్యాల తార, పచ్చిమడ్ల సతీష్‌గౌడ్, కో–ఆప్షన్ సభ్యులు అంజనీదేవి, ఆరోగ్యరెడ్డి, నాగేశ్వర్‌రావు, కమిషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



దుద్దెడలో ర్యాలీ తీస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులు

కొండపాక(గజ్వేల్): సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్ అన్నారు. టీఎస్ డబ్ల్యూ కొండపాక గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో గురువారం దుద్దెడ గ్రామంలో సైబర్ అంబాసిడర్ ప్రోగ్రామ్‌పై అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మహాదేవ్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు సైబర్ నేరాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో పరిచయం పెంచుకొని మోసాలకు గురికావొద్దన్నారు. ఫొటోలు, వీడియోలు, ఓటీపీలు ఎవరికీ పడితే వారికి షేర్ చేయకూడదన్నారు. అనుకోని సందర్భాల్లో సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే 1930 నంబరుకు డయల్ చేసి సమాచారాన్ని చేరవేయాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, గురుకుల పాఠశాల హెచ్‌ఎం శశిధర్, వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, ఉపాధ్యాయులు స్వప్న, జ్యోతీ, ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను 0.25 శాతం నుంచి 0.125 శాతానికి తగ్గించేలా కృషి చేయాలని కోరుతూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందించారు. గురువారం ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి ఆధ్వర్యంలో కలిసిన పాలకవర్గ సభ్యులు ఇంటి పన్ను విధింపు తగ్గించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వైస్ చైర్మన్ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు చంటి, నరేందర్, కనకమ్మ, జుబేదాఖతూన్, లీల, తార, సతీష్, కో–ఆప్షన్ సభ్యులు అంజనీదేవి, ఆరోగ్యరెడ్డి, నాగేశ్వర్‌రావు, కమిషనర్ రాజేంద్రకుమార్ ఉన్నారు.

పెరటి కోళ్ల యూనిట్ల పంపిణీ



కోడిపిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కీర్తన

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 12 యూనిట్ల (300 కోళ్లు) పెరటి కోళ్లను ఎంపీపీ తలారీ కీర్తన, సర్పంచ్ బోడుగం పద్మలు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయసారథి, మనోహర్, విజయ, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో సుబ్రమణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ, పంచలోహ ఉత్సవ మూర్తుల చర ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారంతో వైభవంగా ముగిశాయి. క్షేత్రం నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో తమిళనాడులోని తిరుత్తరణీ సుబ్రమణ్యస్వామి ఆలయ వేద పండితులు గోపిగురకుల్, రుత్విజుల బృందం మంత్రోచ్చారణలతో ప్రాంతమంతా మార్మోగింది. తెల్లవారుజామున 3:30 గంటల నిర్ణీత సుముహూర్తంలో భక్తుల జయ జయధ్వానాల మధ్య సుబ్రమణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ రాజేశంగౌడ్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త దిలీప్ అగర్వాల్, వరంగల్ భద్రకాళీ ఆలయ అర్చకులు సోమసుందర్ శర్మ, గోలోకాశ్రమ నిర్వాహకులు గౌరీభట్ల శ్రీనాథశర్మ, తిరుత్తరణీ సుబ్రమణ్యస్వామి ఆలయ అర్చకులు, క్షేత్ర నిర్వాహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నియామకం**

బెజ్జంకి(సిద్దిపేట): శ్రీధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి బెజ్జంకి సేవా సమితి నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా బొమ్మిడి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా తిపురాని తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా నార్ల రాజు, ఉపాధ్యక్షుడిగా బొనగిరి పరశురాములు, సంయుక్త కార్యదర్శిగా బొనగిరి శేషుకుమార్, కోశాధికారిగా వడ్డేపల్లి ప్రసాద్, సభ్యులుగా నాగరాజు, నరహరి, సత్యం, అశోక్, శ్రీనివాస్, ప్రణయ్‌చారి, సాయికుమార్, అజయ్, సంపత్, మనోహర్‌లను ఎన్నుకున్నారు

◆ **సీపీఐ రాష్ట్ర కార్యదర్శికి స్వాగతం**



సాంబశివరావుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికై తొలిసారిగా కరీంనగర్‌లో జరిగే సమావేశానికి వెళ్తున్న కూనంనేని సాంబశివరావుకు గురువారం సీపీఐ నాయకులు బెజ్జంకి క్రాసింగ్ వద్ద గల రాజీవ్ రహదారిపై ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, అన్నాడి మల్లారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్, మండల కార్యదర్శి రూపేశ్, బోయినిపెల్లి అశోక్‌రావు, మధు, శ్రావణ్, లచ్చయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

◆ **ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి**

మద్దూరు(హుస్నాబాద్): ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తున్న బదిలీలు, పదోన్నతులపై ఏర్పడిన సంక్షోభాన్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించే చర్యలు తీసకోవాలని టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు రంగు రాజమల్లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రానున్నది ఎన్నికల సమయం కాబట్టి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని లేకపోతే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల అంశం కనుమరుగయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

◆ **పంటల పరిశీలన**

నంగునూరు(సిద్దిపేట): వరి పంట ఎర్రబారుతున్నందున వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలని తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శ్రీదేవి రైతులకు సూచించారు. పాలమాకులలో రైతు రేపాక తిరుపతిరెడ్డి సాగు చేసిన ఆర్ఎన్ఆర్ రకం వరి పంటను గురువారం శాస్త్రవేత్తల బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం శ్రీదేవి మాట్లాడుతూ.. రైతులు ఇష్టారీతిగా ఎరువులు వాడకుండా తగు మోతాదులో వాడుతూ పొలంలో కలుపు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, ఉమారాణి, శ్వేత, రైతుబంధు సమితి అధ్యక్షుడు వేల్పుల అయిలయ్య పాల్గొన్నారు.

◆ **బస్టాండ్‌లో దుకాణాలకు టెండర్లు**

సిద్దిపేటకమాన్: సిద్దిపేట, చేర్యాల, దుబ్బాక, చిన్నకోడూర్ ఆర్టీసీ బస్టాండ్లలో ఖాళీగా ఉన్న దుకాణ సముదాయాలను టెండర్ల ద్వారా అద్దెకు ఇస్తామని ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 23వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు సిద్దిపేట డిపో మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 9వ తేదీన ఉదయం 10 గంటలకు సంగారెడ్డిలో టెండర్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

◆ **డీబీఎఫ్ నాయకులను వెంటనే విడుదల చేయాలి**

గజ్వేల్‌రూరల్: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైద్య విద్యార్థిని ప్రీతికి సంబంధించిన ఆ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని ప్రశ్నించిన డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్‌ను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, వెంటనే అతడిని విడుదల చేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. వరంగల్ కేయూ మెడికల్ కళాశాలకు చెందిన గిరిజన విద్యార్థిని డాక్టర్ ప్రీతి సీనియర్‌ల వేధింపులతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రీతి ఆత్మహత్యాయత్నానికి గల కారణలపై కళాశాల సిబ్బందిని ప్రశ్నించిన డీబీఎఫ్ నాయకులు రాజేందర్‌తో పాటు దళిత సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మహిళలు ఆర్థికంగా, సమాజికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి 19వ వార్డు అరుంధతి కల్యాణ మండపంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్, రెయిన్‌బో స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మంత్రి హరీశ్‌రావు గురువారం ప్రారంభించారు. కుట్లు, అల్లికలు మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను చూపిస్తాయన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేందుకు, జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందన్నారు. సెట్విన్ ద్వారా ఇప్పటికే ఎంతోమంది మహిళలకు కుట్లు, అల్లికలు, మగ్గం వర్క్, బ్యూటీషన్ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించిందని గుర్తు చేశారు. కుట్లు, అల్లికల శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నందుకు రెయిన్‌బో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రజితను మంత్రి హరీశ్‌రావు అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ ప్రభుత్వం ద్వారానే ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామని మంత్రి తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాలసాయిరాం, వార్డు కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఐఏఎస్ వెంకట్ నర్సింహారెడ్డి తల్లి జానాబాయి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో చెందిన విషయం తెలిసిందే. తల్లి మరణంతో బాధపడుతున్న వెంకట్ నర్సింహారెడ్డిని గురువారం మంత్రి హరీశ్‌రావు, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్ నర్సింహారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశంగౌడ్, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, మండల కో–ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, నాయకులు దుర్గయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చిన్నకోడూరు(సిద్దిపేట): మైలారం పాఠశాలలో..



దుబ్బాక: ఉపాధ్యాయులతో విద్యార్థులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని మైలారం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు విఠల్, రాజేశ్వర్‌రావు, సరిత, వందన తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణమవుతుందని ఉప్పర్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఉమాదేవి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఉప్పర్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, నూర్‌బాబా తదితరులున్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం



హుస్నాబాద్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



దుబ్బాక: శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, తదితరులు

హుస్నాబాద్: ప్రభుత్వం అంధత్వ నివారణే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. గురువారం పట్టణంలోని 17వ వార్డులో గల సరస్వతీ శిశుమందిర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ వల్లపు రాజు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కో–ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బాక: కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని 15వ వార్డులో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ పల్లెమీన రామస్వామితో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణ బాలకిషన్, కమిషనర్ పాతూరి గణేశ్, కౌన్సిలర్లు ఆసయాదగిరి, రాజవ్వ, తదితరులున్నారు.

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దమ్మక్కపల్లి గ్రామంలో సర్పంచ్ మల్లేశంతో కలిసి ఎంపీపీ సుగుణ గురువారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు ఆరుట్ల కనకయ్య, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఏఎన్ఎం కనకమ్మ, సుశీల, సిద్దులు, చంద్రకళ, సుజాత పాల్గొన్నారు.

పశువులు వ్యాధుల బారినపడకుండా చూసుకోవాలి



హుస్నాబాద్‌రూరల్: జీవాలకు మందులు వేస్తున్న ఎంపీపీ మానస, జెడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి



చిన్నకోడూరు(సిద్దిపేట): జీవాలకు నట్టల నివారణ మందు వేస్తున్న దృశ్యం

హుస్నాబాద్‌రూరల్: రైతులు పాడి పశువులు వ్యాధుల భారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. గురువారం తోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎంపీపీ లకావత్ మానసతో కలిసి రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. రైతు కుటుంబాలకు పశుపోషణ అదనపు ఆదాయాన్ని తెచ్చిపెడుతుందన్నారు. పాల ఉత్పత్తిదారులు, రైతులు పశువులు వ్యాధుల బారినపడకుండా చూసుకోవాలని, అందుబాటులో ఉండే పశువైద్యులను సంప్రదించి వైద్యం చేయించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌భార్గవ్, సర్పంచ్ పోలవేని లతసంపత్, వైద్య సహాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): జీవాలకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి మంజుల అన్నారు. గురువారం చిన్నకోడూరులో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవాలు వ్యాధుల బారినపడకుండా ముందస్తుగా నట్టల నివారణ మందు వేయించాలని గొర్రెల కాపలారుదారులకు సూచించారు. ఏడాదికి మూడుసార్లు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని గొర్రెల కాపలాదారులు వినియోగించుకోవాలన్నారు. జీవాలకు వ్యాధులు సోకితే వెంటనే పశువైద్యులను సంప్రదించా లన్నారు. జీవాల పెంపకంతో గొల్లకురుమలకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కాపలాదారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

నంగునూరు(సిద్దిపేట): జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ టీకా తోపాటు మందు వేయించాలని కురుమ సంఘం మండలాధ్యక్షుడు, ఎంపీటీసీ తిరుపతి రైతులకు సూచించారు. గురువారం మగ్దుంపూర్‌లో నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి రామ్‌రెడ్డి, కురుమ సంఘం నాయకులు వాసర యాదమల్లు, పోచయ్య, రవి, నర్సయ్య, నర్సింహులు, బీరయ్య, రాజు, బాల్‌రాజు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): గొర్రె, మేకలు నట్టల వ్యాధులకు గురి కాకుండా వ్యాక్సిన్లు వేయించుకోవాలని పశువైద్యాధికారి నిఖిల కోరారు. మండల పరిధిలోని దుద్దెడలో గురువారం సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్‌లతో కలసి గొర్రె, మేకలకు నట్టల నివారణ వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గురజాడ బాలాజీ, నాగరాజు, గొర్రె, మేకల కాపర్ల సంఘం నాయకులు దోమల నర్సింలు, జక్కుల బాలయ్య, బాలమల్లు, శ్రీశైలం, యాదగిరి పాల్గొన్నారు.